ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 సంచిక: 226 పేజీలు: 4 వెల: రూ.3/- శనివారం 23 నవంబర్ 2024 ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## భారతీయ సంస్కృతీ
# సంప్రదాయాలు గొప్పవి




### వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి
### లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు
### రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం

హైదరాబాద్, నవంబర్ 22 (ప్రభాత ఉదయం): భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా

..మిగతా 2లో



## హైదరాబాద్ ఫార్మాసిటీలో
# భారీగా పెట్టుబడులు

### గ్రీన్ ఫార్మాసిటీలో పెట్టుబడులు పెట్టనున్న పలు కంపెనీలు
### ముందుకు వచ్చిన పలు దిగ్గజ కంపెనీలు
### రూ.5,260 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న సంస్థలు
### 12,490 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం
### సచివాలయంలో ముఖ్యమంత్రితో ఫార్మా ప్రతినిధులు భేటీ
### పరిశ్రమల ఏర్పాటుకు ఎంవోయూలపై సంతకాలు

హైదరాబాద్, నవంబర్ 22 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ మహానగరంలో విశ్వనగరంగా ఎదుగుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు భాగ్యనగరంలో పెట్టుబడులు పెట్టాయి. వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూలైన్‌లో వేచి ఉన్నాయి. తాజాగా.. హైదరాబాద్ ఫార్మాసిటీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలోని ఐదు దిగ్గజ ఫార్మా కంపెనీలు ముందుకొచ్చాయి. డాక్టర్ రెడ్డీస్, అరబిందో,

..మిగతా 2లో

# ఆదానీతో మోడీది ఆర్థిక బంధం

### ఆదానీని వెంటనే అరెస్ట్ చేయాలి
### తెలంగాణలో ఆదానీకి ఇంచుభూమి ఇవ్వలేదు
### కెటిఆర్ వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు

హైదరాబాద్, నవంబర్ 22 (ప్రభాత ఉదయం): దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారం తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది. అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కేటీఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు.అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబయలు చేసినందున వెంటనే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన

..మిగతా 2లో



# చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

### అధికారులతో కీలక సమావేశంలో నిర్వహించిన రంగనాథ్

హైదరాబాద్, నవంబర్ 22 (ప్రభాత ఉదయం): ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా ఈ ఏడాది జూలైలో ఏర్పడిందని.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్‌ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషనర్ రంగనాథ్ కీలక సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఈఎన్సీలు, ఇరిగేషన్ సీఈలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ అధికారులతో

..మిగతా 2లో



## అనర్హతపై స్పీకర్‌దే
# తుది నిర్ణయం

### తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
### ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
### నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
### అనర్హత పిటిషన్లపై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు



హైదరాబాద్, నవంబర్ 22 (ప్రభాత ఉదయం): ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు

..మిగతా 2లో

## ఆదానీతో ఒప్పందాలు
# రద్దు చేసుకోవాలి

### కాంగ్రెస్ డబుల్ స్టాండర్డ్ విధానాలు వీడాలి
### ఒప్పందాలు రద్దు చేసుకునేలా రాహుల్ చర్య తీసుకోవాలి
### మీడియా సమావేశంలో కెటిఆర్ డిమాండ్



హైదరాబాద్, నవంబర్ 22 (ప్రభాత ఉదయం): పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఒకలా, గల్లీలో మరోలా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతలంతా రెండు నాలుకల ధోరణితో ఉన్నారని కేటీఆర్ మండిపడ్డారు. అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలపై తెలంగాణ బీజేపీ వైఖరి ఏంటో చెప్పాలి?. అదానీ వ్యవహారంతో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని మరోసారి రుజువైంది.అదానీతో

..మిగతా 2లో

# చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

### పది మంది నక్సల్స్ హతం



సుక్మా, నవంబర్ 22 (ప్రభాత ఉదయం): చత్తీస్‌ఘడ్ లోని సుక్మాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది నక్సల్స్ హతం అయ్యారు. బెజ్జి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్‌రాజ్ తెలిపారు. అయితే నక్సలైట్లను మట్టుపెట్టిన తర్వాత డిస్ట్రిక్ రిజర్వ్ గార్డులు సంబరాలు చేసుకున్నారు. నక్సల్స్‌ను హతమార్చిన ఆనందంలో చిందేశారు. గన్నులు పట్టుకుని .. గుంపులుగా డ్యాన్స్ చేశారు. గిరిజన తెగల స్టయిల్‌లో నృత్యం చేశారు. కొరాజ్‌గూడ, దంతేస్పురం, నాగారం, బందార్పదార్ గ్రామాల్లోని

..మిగతా 2లో

# చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

మొదటి పేజీ తరువాయి...

సమీక్ష సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు. 'ఐఎండీ 1875లో ఏర్పడింది. హైడ్రా జీహెచ్ఎంసీలో భాగం కాదు. ఇది వరకు ఈవీడీఎం పేరుతో జీహెచ్ఎంసీలో భాగంగా ఉండేది.. అప్పుడు ఐఏఎస్‌లు, కమిషనర్లు ఉండేవారు. ఇప్పుడు సెపరేట్ వింగ్‌గా ఏర్పడింది. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉంది.దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారు. కేవలం జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి.. వాటికోసం హైడ్రా పనిచేస్తుంది. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు.. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది..ఇప్పుడు కనెక్టివిటీ లేదు. నాలాలు కూడా సరిగా లేవు. గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతాయి..దివి సీమ ఉప్పెన వచ్చినప్పుడు 10వేల మంది చనిపోయారు. పేదరికం వల్ల చాలామంది ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు. 'ఐఎండీ వల్ల ముందే ఊహించగలుగుతున్నారు.. డిజాస్టర్స్‌లో కూడా మార్పులు వస్తున్నాయి..దేశంలో అర్బనైజేషన్ పెరుగుతుంది.తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉంది. సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీగా కూడా ఉన్నాను. 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుంది. మెట్రో సిటీలలో వాతావరణ మార్పులు ఎక్కువగా ఉన్నాయి. క్లౌడ్ బరస్ట్ కూడా పెరుగుతున్నాయి. నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి.. వర్షం పడినప్పుడు వరద నీరు ఇంకడానికి చాలా సమయం పడుతుంది. సాయంత్రం 4, 5 గంటలకు వర్షం పడితే భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.. ఆ నీరు ఇంకడానికి మార్గాలు లేవు.. సిటీలో 150 వాటర్ లాగింగ్స్ ఉన్నాయి. అర్బన్ డిజాస్టర్‌ల మీద ఫోకస్ పెట్టాలి. 157 ఏడబ్ల్యూఎస్ స్టేషన్స్ ఉన్నాయి.. ఇంకా కావాలి. ప్రతి 15నిమిషాలకు బెంగుళూరులో ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌ల నుంచి డేటా కలెక్ట్ చేస్తారు.. మనం కూడా దీనికి మారాలి. సిటీలో వెదర్ రెడర్స్ కావాలి..జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి హిల్ ఏరియాల్లో పెట్టాల్సిన అవసరం ఉంది. వెదర్ అలర్ట్స్ స్పెసిఫిక్‌గా ఉండాలి. ఇక్కడ వర్షం పడుతుందని కాకుండా ఇక్కడ పడదని చెప్పేలా వెదర్ అలర్ట్స్ ఉండాలి. వర్షాలు పడుతున్నపుడు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం వల్ల ఎకనామికల్ లాస్ కూడా ఏర్పడుతుంది..హైడ్రా, ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. అర్బన్ డిజాస్టర్స్ కో సంబంధించి ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. నేను మెకానికల్ ఇంజనీర్‌ని, అయినా వీటి గురించి తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. ప్రజలు వెదర్ అలర్ట్స్‌ని సీరియస్‌గా తీసుకునేలా హైడ్రా పని చేస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.



## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

మొదటి పేజీ తరువాయి...

గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగిసింది.

## ఆదానీతో మోడీది ఆర్థిక బంధం

మొదటి పేజీ తరువాయి...

అవినీతిపై రాహుల్‌గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కించుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. 2014 తర్వాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైళ్లో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలేవని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు. అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమి ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదని టీపీసీసీ చీఫ్ జోస్యం చెప్పారు. అదానీ ఆర్థిక నేరంలో మోదీకీ భాగస్వామ్యం ఉందంటూ మహేశ్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. అదానీని వెంటనే అరెస్టు చేయాలని, లంచం అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అరెస్టయితే అనేక అంశాలు బయటకి వస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ ప్రభుత్వంలో ఆయన వేల కోట్ల లబ్ది పొందారని, అదానీ ఆగడాలపై రాహుల్ ఎన్నిసార్లు ప్రశ్నించినా మోదీ కనీసం స్పందించలేదని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. అర్హత లేకున్నా అదానీ రుణాలు పొందారని, ఆయన వల్ల ప్రజలపై పెను భారం పడిందని ఆగ్రహించారు. అనేక దేశాలనూ అదానీ మోసం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కెన్యా దేశం మాదిరిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అదానీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. ఢిల్లీలో ఒకలా తెలంగాణలో మరోలా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. అదానీ అవినీతిపరుడు అయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అంటూ ప్రశ్నించారు. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశం నిజం కాదా అంటూ ధ్వజమెత్తారు. అదానీతో దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలు వెంటనే రద్దు చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అని చెప్పిన రేవంత్.. తెలంగాణలో మాత్రం ఆయనకు గజమాల వేశారంటూ ధ్వజమెత్తారు.

## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

మొదటి పేజీ తరువాయి...

వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది.

## చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

అటవీ ప్రాంతాల్లో కొంటా, కిస్టారం ఏరియా కమిటీ నక్సల్స్ సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో.. ఉదయం ప్రత్యేక దళాలు ఆపరేషన్ చేపట్టాయి. ఆ ప్రాంతం నుంచి 10 మంది నక్సలైట్ల మృతదేహాలను రికవరీ చేసినట్లు ఐసీ సుందర్‌రాజ్ తెలిపారు. నక్సల్స్ నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్సాస్ రైఫిళ్లు, ఏకే-47, ఎస్ఎల్ఆర్ గన్లను కూడా సీజ్ చేశారు.జిల్లా రిజర్వ్ గార్డులతో పాటు సీఆర్పీఎఫ్ దళాలు కూడా కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

## హైదరాబాద్ ఫార్మాసిటీలో భారీగా పెట్టుబడులు



మొదటి పేజీ తరువాయి...

హెటిరో, ఎంఎస్ఎన్, లారస్ కంపెనీలు గ్రీన్ ఫార్మాసిటీలో పెట్టుబడులు పెట్టనున్నాయి.ఈ క్రమంలోనే దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్ మహానగరంలో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతో పాటు కాలుష్య రహితంగా ఏర్పాటు చేసే గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుక్రవారం(నవంబర్ 22) రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు చేశారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5,260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12,490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది.ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి. గ్లాండ్ పార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్స్టన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపించనుంది. డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది. హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది. మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కంపెనీలు ఫార్మా సిటీలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రెడీ కాగా.. పరిశ్రమల స్థాపనకు తమ ప్రభుత్వం అనుకూల వాతావరణం సృష్టిస్తుందని మంత్రి తెలిపారు.

## కేబినెట్ విస్తరణకు ప్రభుత్వం కసరత్తు

**మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం విస్తరణ!!**

**మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వనున్న అధిష్టానం**

**యువతకు అధిక అవకాశాలు కల్పించాలని కసరత్తు**

**కొందరి శాఖలలలో మార్పు కూడా ఉండే అవకాశం**

**హైదరాబాద్, నవంబర్ 18 (ప్రభాత ఉదయం):** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుండటంతో దానికంటే ముందే ముహూర్తం ఫిక్స్ కానుంది. ఆ తర్వాతా అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు, కుల గణన సర్వే, మరియు ఆర్ ఓ ఆర్ చట్టంపై చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇప్పటికే అనేక కీలక అంశాలను ఈ సమావేశాల్లో ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతోంది.డిసెంబర్ 7తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన పదవీకాలంలో ఏడాది పూర్తి చేయనుంది. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం ఈ ప్రక్రియ వేగం పుంజుకోనుందని తెలుస్తోంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలకు ప్రస్తుతం కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం, విస్తరణను మరింత కీలకంగా మారుస్తోంది.ఈ మంత్రివర్గ విస్తరణలో మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, యువతకు అధిక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక బెర్త్ కచ్చితంగా ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. విస్తరణలో తోడుగా కొన్ని శాఖల మార్పు కూడా ఉండే అవకాశం ఉంది. మొత్తం 6 మంత్రివర్గ స్థానాల కోసం 10 మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్‌బీ నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావుబీ మహబూబ్ నగర్ మక్తల్ నుండి వాకిటి శ్రీహరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఎస్టీ కోటాలో బాలునాయక్, నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బలమైన ఆశావహులుగా ఉన్నారు.ఇదిలా ఉంటే రాష్ట్రంలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఆసరా పెన్షన్, రైతు భరోసా వంటి పథకాల అమలుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పథకాలు ప్రజల్లో ప్రభుత్వం పై నమ్మకాన్ని పెంచేందుకు దోహదపడతాయని భావిస్తోంది. ఇదిలా ఉంటే కొండపోచమ్మ సాగర్ సమీపంలోని హరీష్ రావు ఫాం హౌస్ పై విచారణను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ చర్యతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కనుంది. ఇవన్ని రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి . డిసెంబర్ సమావేశాలు, మంత్రివర్గ విస్తరణపై అందరి పోకస్ ఉంది.



## ఆదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా?. దీనిపై రాహుల్ గాంధీ జవాబు చెప్పాలన్నారు.అదానీ అవినీతిపరుడైతే సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో రాహుల్ గాంధీ చెప్పాలని అన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయించాలి. కెన్యా లాంటి చిన్న దేశాలే రద్దు చేసుకున్నప్పుడు రేవంత్ ఎందుకు రద్దు చేసుకోరు?. అదానీతో ఒప్పందాలపై పునరాలోచన చేయాలని ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి సైతం అన్నారు. ఈ అంశంలో షర్మిల సూచనలను ముఖ్యమంత్రి తీసుకోవాలి. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అన్న రేవంత్.. తెలంగాణలో మాత్రం గజమాల వేస్తున్నారు. స్కిల్ యూనివర్శిటీకి రూ.100 కోట్లు తీసుకోవడం తప్పా?.. కాదా?. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశమైన మాట వాస్తవం. ఆయనతో రేవంత్ సర్కార్ రద్దు ఒప్పందాలు చేసుకోవటం లేదు?. అదానీ వేల కోట్ల రూపాయల ఒప్పందాలపై రోజూ విమర్శించే రాహుల్ దీనికి సమాధానం చెప్పాలి. రాహుల్‌కి తెలిసే రేవంత్ రెడ్డి విరాళం తీసుకున్నారా?. జాతీయ పార్టీకి ఢిల్లీలో ఒక నీతి ఉంటే గల్లీలో మరొక నీతి ఉంది. బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ అయితే కాంగ్రెస్ డబుల్ స్టాండర్డ్ పార్టీనా?.అని ప్రశ్నలు కురిపించారు. కేసీఆర్ హయాంలో ఎంత ప్రయత్నం చేసినా తెలంగాణలో అదానీకి అవకాశం ఇవ్వలేదు. ఆయనతో మేము ఫొటోలు దిగిన మాట వాస్తవం. అంతే మర్యాదగా బయటకు పంపించాం. రేవంత్ మాత్రం అదానీకి ఎర్ర తివాచీ పరచి స్వాగతం పలికారు. అదానీతో చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకోవాలి. బడే బాయ్ మోదీ ఆదేశాలను చోటా బాయ్ రేవంత్ అమలు చేశారు. తెలంగాణలో అదానీ వ్యాపార సామ్రాజ్య ఏర్పాటుకు ముఖ్యమంత్రి సహకారం అందిస్తున్నారు. అదానీ వ్యవహారంతో భారతదేశ ప్రతిష్ఠ మసకబారింది. ఈ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి. రామన్నపేటలో అదానీ సిమెంట్ పరిశ్రమ వద్దని ఆందోళన చేసినా రేవంత్ పట్టించుకోలేదని అంటూ ధ్వజమెత్తారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రీడా పోటీలలో ఓవరాల్ చాంపియన్లుగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు



ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచిన రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

బుద్వేల్, నవంబరు22(ప్రభాత ఉదయం) : ప్రపంచంలో అధిక జనాభ కలిగి ఉన్న భారతదేశం క్రీడల్లో వెనుకబడి ఉండటం శోచనీయం అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రీడా పోటీలు గురువారం సాయం త్రం ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవం కార్యమంలో ఆయన వర్సిటీ ఉన్నతాధికారులతో కలసి పాల్గొన్నారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, అన్ని విద్యా విధానాలు క్రీడల పాధాన్యతనను నొక్కి చెబుతున్నప్పటికి దానికి తగిన ఆచరణ ఉండటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్పోర్ట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం సంతోషకరమన్నారు. రానున్న సంవత్సరాలలో విశ్వవిద్యాలయం బడ్జెట్ లో క్రీడలకు అధిక కేటాయింపులు చేపట్టేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడల వల్ల విద్యారులలో ఐక్యత, పాజిటివ్ థింకింగ్, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు.

**ఓవరాల్ చాంపియన్లుగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వద్యాలయంలో ఐదు రోజుల పాటు జరిగిన వర్సిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు శుక్రవారం ముగిసాయి. క్రీడల పోటీలలో ఓవరాల్ చాంపియన్లుగా బాల బాలికల విభాగంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల నిలిచింది. అథ్లెటిక్స్లో వ్యక్తిగత విభాగంలో బాలురు, బాలికల విభాగంలో అశ్వారావుపేట్ కు చెందిన కె.అనిల్ కుమార్, ఎం. రచన లు చాంపియన్లుగా నిలిచారు. ఈ పోటీలలో 11 కళాశాలలకు చెం దిన 415 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేందర్ రెడ్డి, యూనివర్సిటీ అబ్జర్వర్. హెడ్ పిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జె.సురేశ్, కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ ఎ.విజయలక్ష్మి, డాక్టర్ ప్రశాంత్ తో పాటు అద్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డిని కలిసి వినతి పత్రం అందచేస్తున్న వనంపల్లి జైపాల్ రెడ్డి

## రాజేంద్రనగర్ డివిజన్ జలమండలిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

బుద్వేల్, నవంబరు22 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి కార్యాలయంలో పనిచేస్తున్న వారికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డికి ఏఐటీయుసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనం పల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం తేదీ 2021 జూలై 11న జీవో నెంబర్ 60 ని విడుదల చేసిందన్నారు. దాని ప్రకారం జలమండలి లో పనిచేసే వంప్ ఆపరేటర్స్, సూపర్వైజర్ లకు నెలకు రూ.19,500లు, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750లు వేతనంగా ఇవ్వాలన్నారు. అయినప్పటికి రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి లో తక్కువగా వేతనాలు ఇసు బిన్నారన్నారు. పెరిగిన ధరల నేపద్యంలో జలమండలి లో పనిచేస్తున్న కార్మికులు అనేక ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.చిన్నారెడ్డి తమ సమస్యలను సానుకూలం గా విన్నారని, సంబదిత అదికారులకు పంపించి న్యాయం జరిగేటట్లు చూస్తానన్నారని జైపాల్ రెడ్డి వెల్లడించారు. డాక్టర్ జి.చిన్నారెడ్డిని కలసిన వారిలో కార్మికులు శ్రీనివాస్ రెడ్డి, రాజు, బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/శంషాబాద్, నవంబర్ 22(ప్రభాత ఉదయం) వ్యవసాయం విశ్వ విద్యాలయంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గ్రీన్ వాక్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ప్రాంతాలైన ప్రెస్టేజ్ శనివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రీన్ వాక్, గాంధీనగర్, మానస హిల్స్, పరిసర ప్రాంతాలు సహారా హెూమ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడానికి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఓల్డ్ జలాల్ లు బాబా నగర్, న్యూ జలాల్ బాబా నగర్, 24, 9 9 మహబూదాబాద్, హ్యాపీ హెూమ్స్ ఫర్ ట్యూనర్, సహారా హెూమ్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. కాటేదాన్ విద్యుత్ సెక్షన్ లో... కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని గ్రీన్విచ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల లక్ష్మిగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు లక్ష్మీగూడ గ్రామం, ఆర్ జి కె, వాంబే కాలనీ, బృందావన్ కాలనీ, గణేష్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని కాటేదాని విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**శంషాబాద్ లో...**

శంషాబాద్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో నిర్వహణ నిమిత్తం శనివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని కోత్వాల్ గూడ , ఆర్కే గార్డెన్, ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డు, చెన్నమ్మ హెూటల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు అంత రాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని పాల్మాకుల విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం శనివారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని పాల్మాకుల, ఈ నామ్ చేరి, పాల్మాకుల క్వార్టర్స్, మదనపల్లి పాత తాండ, పెద్ద తూప్ర తాండ, కేకే బస్తి విలేజెస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగ ధరలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

23/11/2024న (రేపు) 10:00 గంటల నుండి. నుండి 13:00 గంటల వరకు. 33/11 %ఖఎ% ఎఫ్పిఎ సబ్-స్టేషన్ ప్రభావిత ప్రాంతాల నుండి వెలువడే 11 కెవి దర్గా ఫీడర్లో విద్యుత్తు ఆపివేయబడుతుంది: హిమాయత్సాగర్ గ్రామం, గెస్ట్ హౌస్, పొంగులేటి రిడ్ఇన్సిడ్ రోడ్ నిర్వహణ పనులు చెట్ల నరికివేత , 14:00 గంటల నుండి 17:00 గంటల వరకు 33/11 విద్యుత్ సబ్-స్టేషన్ కోసం షెడ్యూలు చేయబడిన అన్ని 11 %ఖఎ% ఫీడర్లలో మొత్తం షట్డౌన్ ఉంటుంది. ప్రభావిత ప్రాంతాలు: మొత్తం %ఋూా, ఞూా% అన్వర్ నివాసం, %=ఖ% ఫార్మ్ హౌస్, టోల్ ప్లాజా, హిమాయత్సాగర్ గ్రామం, గెస్ట్ హౌ స్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి నివాసం, గృహం, గృహం, గృహం వ్యవసాయ క్షేత్రం, ఆనంద నిలయం. బి. అమర్ సింగ్



మాట్లాడుతున్న బొక్క బాల్ రెడ్డి

## హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, నవంబర్ 22(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీనత వల్ల హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయాని తెలంగాణ బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి ఆరోపించారు . శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రం లో హిందూ మందిరాల లో ఉన్న విగ్రహాల ధ్వంసం పట్ల తెలంగాణ బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్రంలో సికింద్రాబాద్ మొదలుకొని తాజాగా భూపాలపల్లి జిల్లా లో హనుమంతుని విగ్రహ ధ్వంసం వరకు జరిగిన దాడుల్లో ఇప్పటివరకు ఒక్క నిందితుడి పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించకుండా ఉండడమే ఇటివంటి ఘటనలు జరగడానికి కారణం అని అన్నారు తమ పార్టీ ఎంపీలు ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకుని,సంబంధం లేకపోయినా పక్క జిల్లాల్లో కాపలా కాసి అడ్డుకుని అరెస్ట్ చేస్తున్న పోలీస్ లు,అసలు హిందూ మందిరాల మీద ఇటువంటి దాడులు ఎందుకు జరుగుతున్నాయి,ఎవరు చేస్తున్నారు,ఏ కారణం కోసం చేస్తున్నారు అనేది తేల్చి తమ చితశు ద్ధి నిరూపించుకోవాలి అన్నారు.ప్రజా సమస్యల కోసం తాము రోడ్డు పైకి వస్తే శాంతి భద్రత పేరు చెప్తున్న పోలీస్ లు,హిందూ మందిరాల పై దాడులు శాంతి భద్రత లకి విఘాతం కాదా అని ప్రశ్నించారు.అమ్మవారి గుడి దగ్గర నుండి హనుమంతుని గుడి వరకు ధ్వంసం అవుతుంటే తెలంగాణ హిందువుల మనోభావాలు దెబ్బతింటుంటే,రేవంత్ రెడ్డి సర్కార్ చోద్యం చూస్తోంది అన్నారు.ధ్వంసం చేస్తున్న వారిని శిక్షించకుండా,వారి మానసిక పరిస్థితి సరిగా లేదని చేతులు దులుపుకోవడం సరికాదు అన్నారు హిందువుల ఓర్పుకి కూడా ఒక హద్దు ఉంటుంది అని,తమ సంస్కృతి,తాము నమ్మిన దైవ విగ్రహాలు ధ్వంసం అవుతుంటే ఇక చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని అన్నారు హెూమ్ శాఖ స్వయంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉన్నతస్థాయి సమీక్ష చేసి,వరుసగా జరిగుతున్న ఈ దాడులని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు



చలిలో వణుకుతూ రోడ్డు పక్కన పడుకున్న వారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్న పెండ్యాల సాయి మల్లిక్

## చలిలో వణుకుతు పడుకున్న వారికి దుప్పట్లు పంపిణీ

బుద్వేల్, నవంబరు22(ప్రభాత ఉదయం): చలికాలంలో రోడ్ల పక్కన వణుకుతు పడుకునే యాచకులకు బుద్వేల్ నివాసి, శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపకులు పెండ్యాల సాయిమల్లిక్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఆరాంఘర్ నుంచి శివరాంపల్లి, డైరీఫామ్, ఉప్పర్ పల్లి, హైదర్ గూడ, అత్తాపూర్ మీదుగా మెహిదీపట్నం వరకు రోడ్ల పక్కన పడుకున్న యాచకులకు దుప్పట్లు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా పెండ్యాల సాయిమల్లిక్ మాట్లాడుతూ, తన తండ్రి పెండ్యాల శ్రీనివాస్ జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీ శంకర్

## హైదర్గూడలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బుద్వేల్, నవంబరు22 (ప్రభాత ఉదయం) : హైదర్ గూడ తీర్థ ఫోర్ సీజన్ అపార్ట్మెంట్ సమీపంలో ని శివాలయం పక్క వీధిలో రూ.8.45 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను శు క్రవారం అత్తాపూర్ కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అత్తాపూర్ డివిజన్ లో చాలా బస్తీలు, కాలనీలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మొండ్ర కొమురయ్య, సులిగె వెంకటేశ్, నల్లింగ్ లలిత, నల్లింగ్ జగదీశ్వర్, ఎస్.వెంకటేశ్, నల్లింగ్ విజయ్, మల్లికార్జున్, ఉమదు, జి.వెంకటేశ్, జి.దేవేందర్, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి ప్రభుత్వ జీ.ఓ 60ను అమలు చేయాలి

## ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 22(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రగతి భవన్ లో శుక్రవారం జరిగిన ప్రజావాణి లో జలమండలిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. శుక్రవారం సోమాజిగూడ లోని రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి ని కలసి వినతి పత్రం అందజేశారు .వాటర్ బోర్డు రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్ , కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 11/07/ 2021 రోజు జీవో నంబర్ 60 ను విడుదల చేయడం జరిగింది.జీ.ఓ ప్రకారం వాటర్ సప్లై( పంప్ ఆపరేటర్స్) , సూపర్ వేజర్స్ లకు ₹.19500/- లు, కంప్యూటర్ ఆపరేటర్స్లకు ₹.22,750/- లు కనీస వేతనాలు అమలు చేయాలి. ఇప్పటివరకు కార్మికులకు ఇస్తున్నటువంటి కనీస వేతనాలు తక్కువగా ఇస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు పర్చాలి. గ్రేటర్ హైదరాబాద్ లో జీవించాలంటే కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురై అప్పుల పాలు అవుతున్నారు అని వివరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర లోని గత ప్రభుత్వం జీ.ఓ 60ను విడుదల చేయడం మాత్రమే జరిగింది. కార్మికులకు అమలు పరచకుండా కార్మికులను మోసం చేయడం జరిగింది. రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి కార్మికులు తీసుకురావడం జరిగింది. ఈ యొక్క ప్రజాపాలనలో కార్మికులకు జీ.ఓ.నెంబర్ 60 ను అమలు చేసి అదే విదంగా 2021సం,, విడుదలైనప్పటి నుండి కార్మికులకు ఏరియర్స్ కూడా ఇవ్వాలని కోరడం జరిగింది. ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ... జలమండలిలో ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాసరెడ్డి, రాజు, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.



ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఏఐపియుసి నాయకులు జైపాల్ రెడ్డి



సీఎం సహాయనిది పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు

# పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రోహిత్ రావ్

మెదక్, నవంబర్ 22(ప్రభాత ఉదయం) మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చిన్నశంకరం పేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన సాయికుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్.ఓ.సి. ఎమ్మెల్యే రోహిత్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హృదయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత చిన్నపిల్లల గుండె వ్యాధుల వైద్య శిబిరం

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(ప్రభాత ఉదయం)హృదయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత చిన్నపిల్లల గుండె వ్యాధుల వైద్య శిబిరాన్ని నిర్వహించి 86 మంది పిల్లలకు స్క్రీనింగ్ చేయడం జరిగిందని జిల్లా వైద్యశాఖ అధికారి సిద్ధప్ప శుక్రవారం ప్రకటనలో తెలిపారు. హృదయ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని దూద్ దవాఖానాలో 0 నుండి 16 సంవత్సరాల గుండె సంబంధిత వ్యాధులకు నిర్వహించిన వైద్య శిబిరంలో 86 మంది పిల్లలకు స్క్రీనింగ్ చేయగా గుండె వ్యాధుల సమస్యలతో బాధపడుతున్న 30 మంది పిల్లలను గుర్తించినట్లు అయన తెలిపారు. ఇందులో 05 మందికి శాస్త్ర చికిత్సలు చేయాల్సిన అవసరం ఉందని, మిగిలిన 25 మందికి సాధారణ వైద్య సేవలు అందిస్తే వారి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి వరం లాంటిది: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 22(ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల వైద్యానికి వరం లాంటిదని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలో సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు స్థానిక నాయకులతో కలిసి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమస్య ఉన్న ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

లబ్ధిదారుల వివరాలు..

శాలిని గారికి 13500 ( మారుతి నగర్ )

శ్రీనివాస్ గారికి 8500 ( ఓల్డ్ మల్కాజిగిరి )

జగదీష్ గారికి 41000 ( బల్రామ్ నగర్ )

ఈ కార్యక్రమంలో పి.ఎస్.శ్రీనివాస్, తుపాకుల జనార్దన్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పౌష్టిక ఆహారంతో పాటు మెరుగైన విద్య అందించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(ప్రభాత ఉదయం)విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు మెరుగైన విద్యాను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు ఆదేశించారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అలాగే తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తరగతుల నిర్వహణలో ఉన్న లోటుపాట్లను సరిదిద్దాలని, పాఠశాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆదేశించారు. విద్యార్థుల హాజరును పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇమాన్యుల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తిమిల్లులో అగ్నిప్రమాదం

గద్వాల జిల్లా ప్రతినిధి,నవంబర్ 22(ప్రభాత ఉదయం) సీడ్ పత్తి మిల్లులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... శుక్రవారం గద్వాల పట్టణ శివారులో గల ఓ పత్తి జిన్నింగ్ మిల్లులో జిన్నింగ్ చేసే క్రమంలో మిషన్ వద్ద అగ్గి రాజుకుని దూది అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అక్కడ ఉన్నవారు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో పెద్దగా ఆస్తినష్టం వాటిల్ల లేదని యజమానులు తెలిపారు.



జలమండలి జిఎం వినోద్ కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# గౌతమ్ నగర్ డివిజన్ లో మంచినీటి సమస్య పరిష్కరించండి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 22(ప్రభాత ఉదయం) గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్టాప్ కాలనీ, రామాంజనేయ నగర్,అయ్యన్ నగర్,జే.ఎల్.ఎస్ నగర్, న్యూ వేంకటేశ్వర నగర్ లలో మంచినీటి సమస్య పరిష్కరించాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి జలమండలి డివిజన్ -7 జిఎం వినోద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక ప్రజలతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జలమండలి సర్కిల్ -7 జనరల్ మేనేజర్ వినోద్ ని కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...గతంలో మంచినీరు సరఫరా రోజు విడిచి రోజు రెండు గంటల పాటు ఉండేదని, ఇప్పుడు 7 రోజులకోసారి అది కూడా కేవలం అరగంట మాత్రమే సరఫరా ఉందని, ప్రజలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసిన సమస్యను పరిష్కరించాలని కోరగా.... ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజలను వెంట తీసుకొని నేరుగా మారేడుపల్లి లోని వాటర్ వర్క్స్ జీ.యం వినోద్ ని కలవడం జరిగింది. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మారెడ్ పల్లి రిజర్వాయర్ ద్వారా,మహింద్రహిల్స్ ట్యాంక్ నుండి మంచినీరు సరఫరా ఏడు రోజులకోసారి, అరగంట సేపు వదిలితే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పరిస్థితి చలి కాలంలోనే ఈ విధంగా ఉంటే రానున్న వేసవి కాలంలో తీవ్రంగా మారుతుందని, గతంలో ఈ సమస్య పై వాటర్ వర్క్స్ యం.డి.అశోక్ రెడ్డి ని కూడ కలవడం జరిగిందని, నిధుల కొరత తో రిజర్వాయర్ నుండి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేయలేక పోతున్నానమని యం.డి. చెప్పారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే వరకు రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని జీ.యం.ను కోరారు. సానుకూలంగా స్పందించినా యం.డి. ఒక వారం రోజుల లోపు సాంకేతిక పరమైన లోటుపాట్లను సరిద్దిది మునుపటి లాగానే సరఫరా చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునితా రాము యాదవ్ , వాటర్ వర్క్స్ డి. జి.యం. విద్యా సాగర్ మరియు బి.ఆర్.ఎస్. నాయకులు, నాయకురాళ్ళు భారీగా పాల్గొన్నారు

# జర్నలిస్టుపై దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని

## జిల్లా ఎస్పీని కోరిన జర్నలిస్ట్ సంఘాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(ప్రభాత ఉదయం)ఈనెల21న ఓ ప్రధాన పత్రికలో ఇసుకాసరుల నయా దందా అనే శీర్షిక ప్రచురితం కావడంతో ఇసుకమాఫియాకు చెందిన మహేందర్ గౌడ్ అనే వ్యక్తి వార్త రాసిన జర్నలిస్టును చరవాణి ద్వారా బెదిరింపులకు పాల్పడాడు. జర్నలిస్టును భయాబ్రాంతులకు గురిచేసేలా మాట్లాడిన ఇసుక వ్యాపారి మహేందర్ గౌడ్ పై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు శుక్రవారం జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్తలు రాసే జర్నలిస్టుపై దుర్భషలాడటం, బెదిరించడం సమంజషం కాదని, తక్షణమే మహేందర్ గౌడ్ పై కఠిన చర్యలు తీసుకొని, మరొక్కరు జర్నలిస్టులపై దుర్భషలాడకుండా ఉండేలా మహేందర్ గౌడ్ పై చట్ట రీత్యా చర్యలు చేపట్టాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు రవీందర్ రెడ్డి, రామకృష్ణ, హరికృష్ణ, జ్యోతి శీను, టీయూడబ్ల్యూజే 143 నాయకులు రఘునాథ్ రెడ్డి, రాఘవ బంగారు, టి యు డబ్ల్యూ జే ఎఫ్ నాయకులు అక్బర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.



బీసీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ నిరంజన్ కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

# వెనుకబడిన కులాల సమస్యలను పరిష్కరించాలి

## ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అధ్యక్షతన శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులపై బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గంలోని బోయ వాల్మీకి ,తెలుగు ముదిరాజ్, వడ్డెర, రజక, కుమ్మరి, ఉప్పరి ఇతర సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు బీసి కమీషన్ దృష్టికి తీసుకెళ్లారు. గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ..... గద్వాల ప్రాంతంలో బీసీలు వెనుకబడి కులాలను ప్రభుత్వము ప్రాధాన్యత కల్పించాలని కోరారు. గద్వాల ప్రాంతంలో బోయ వాల్మీకి సామాజిక వర్గం కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తించారని, తెలంగాణలో కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. గతంలో అసెంబ్లీ సమావేశంలో కూడా వాల్మీకి జాబితాలను ఎస్టీ జాబితా చేరాలని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని కోరారు. అదే విధంగా ముదిరాజ్ కులస్థులు బిసి డి నుంచి బిసి ఏ లోకి మార్చాలని కోరారు. వడ్డే,రజక కుమ్మరి ఉప్పరి కుల కూడా కుల గణము ను చేసి కుల వృత్తుల పైన ఆధారపడి జీవిస్తున్న వారికి కూడా ప్రభుత్వం తరఫున ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సాహం కల్పించాలి. ప్రభుత్వం నిర్వహించిన కుల గణన క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ కులానికి సంబంధించిన వారి పూర్తి వివరాలను సేకరించి అన్ని కులాలను అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మురళి, వంట భాస్కర్,దౌలన్న లక్ష్మన్న, నారాయణ ,గద్వాల తిమ్మప్ప, నాగశంకర్ , ఆంజనేయులు గువ్వల గోపాల్, పాండు,హరి, కొత్త గణేష్, నాయకులు వివిధ కులాలు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.